పత్రికాప్రకటన

భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో కంట్రోల్ రూం ఏర్పాటు

- అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి

- 24 గంటల్లో భారీ వర్షాల సూచన
- కంట్రోల్ రూం ఫోన్ నెం.0891-2569335
- 18వ తేది నుండి 20వ తేది వరకు కంట్రోల్ రూంసేవలు

విశాఖపట్నం, అక్టోబరు 17 :- ఉత్తర కోస్తా జిల్లాలకు వచ్చే 24 గంటలలో భారీ వర్షాలకు అవకాశమున్నందున జివియంసి ప్రధాన కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తుఫాను, భారీవర్షాల సందర్భంగా ఇబ్బందుల గురించి సమాచారం అందించడానికి కంట్రోల్ రూం ఏర్పాటు చేశారని, కంట్రోల్ రూం ఫోన్ నెంబరు 0891-2569335/0891-2569335 కు ఫోన్ చేయవచ్చునని వివరించారు.

18 వ తేది రాత్రి 8 గంటల నుండి ఉదయం 8 గంటల వరకు కె.సందీప్, టౌన్‌ప్లానింగ్ సెక్షన్ జూనియర్ అసిస్టెంట్ సి.హెచ్ రమేష్, టి.పి.సెక్షన్ (మెయిన్ ఆఫీస్) కు చెందిన మజ్‌దూర్ విధులు నిర్వర్తిస్తారు.

19 వ తేది రాత్రి 8 గంటల నుండి ఉదయం 8 గంటల వరకు జివియంసి మెయిన్ ఆఫీస్ ఐ.ఇ.సి సెల్ జూనియర్ అసిస్టెంట్ రాజేంద్రప్రసాద్, మజ్‌దూర్ అశోక్ లు విధులు నిర్వర్తిస్తారు.

20 వ తేది రాత్రి 8 గంటల నుండి ఉదయం 8 గంటల వరకు పి.హెచ్ సెక్షన్ జి.శేఖర్, అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్సు) సెల్ కు చెందిన మజ్‌దూర్ ఉమామహేశ్వరరావు లు విధులు నిర్వర్తిస్తారని పేర్కొన్నారు.

సాధారణ ప్రజల నుండి, అధికారుల నుండి, వివిధశాఖల అధికారులు, కలెక్టరేట్ ఫిర్యాదులు, సమాచారం స్వీకరించి కమిషనర్ లేదా అదనపు కమిషనర్ (జనరల్) కు చేరవేయాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. తదుపరి ఉత్తర్వులు జారీ చేసేవరకు కంట్రోల్ రూం సిబ్బంది వారి విధులను కొనసాగించాలని వెల్లడించారు.

పౌరసంబంధాల అధికారి
జివియంసి

పత్రికాప్రకటన

స్వచ్ఛత తోనే ఆరోగ్యం ఆనందం

- రెండవజోనల్ కమిషనర్ పి.నల్లనయ్య

- స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రధమ స్దానం లక్ష్యం కావాలి
- అందరు స్వచ్ఛ అంబాసిడర్లు స్వచ్ఛ విశాఖకు దోహదపడాలి
- ఓడిఎఫ్ సాధించాం - లిట్టరింగ్ లేకుండా చూసుకోవాలి
- మనం పాటిద్దాం - తోటివారు పాటించేలా చూద్దాం
- పౌరుల చైతన్యం, భాగస్వామ్యంతోనే సత్ఫలితాలు
- తడి -పొడి చెత్త విభజన - సేకరణ లక్ష్యం కావాలి
- షార్ట్ ఫిల్మ్ నాదేశ పరిశుభ్రతే - నా బాధ్యత ఆలోచింపజేస్తోంది

విశాఖపట్నం, అక్టోబరు 17 :- స్వచ్ఛత తోనే ఆరోగ్యం - ఆనందంగా జివియంసి రెండవ జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య పేర్కొన్నారు. యం.వి.పి డబుల్ రోడ్ లోని ఇంటిగ్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ మేనేజిమెంట్ సంస్ద, జి.వి.యం.సి., వైజాగ్ ఫిల్మ్ సొసైటీ లు సంయుక్తంగా నిర్వహించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మూడవస్దానం, స్వచ్ఛాంద్రప్రదేశ్‌లో బెస్ట్ యుఎల్‌బిగా గుర్తింపు రావడం అందరి సమిష్టి కృషికి నిదర్శనంగా పేర్కొన్నారు. విశాఖవాసుల సుందర స్వప్నంగా అందరు ఆకర్షితులవుతున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. స్వచ్ఛ విశాఖ సాధనకు పౌరులలో చైతన్యం రావాలని అభిలషించారు. ఇప్పటికే ఓపెన్ డిఫికేషన్ ఫ్రీ (ఓడిఎఫ్) సిటీగా సాధించామని, బహిరంగంగా చెత్త , కాగితాలు రోడ్లపై , కాలువలలో వేయకుండా ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మనందరం పాటించాలని, తోటివారు పాటించేలా చూడాలని పిలుపునిచ్చారు. పౌరులందరు చైతన్యవంతం అయి, భాగస్వాములైన నాడే ఉత్తమ ఫలితాలు సాధ్యపడతాయని పేర్కొన్నారు. తడి-పొడి చెత్త విభజన, సేకరణకు ప్రాధాన్యతనివ్వాలని కోరారు. షార్ట్ ఫిల్మ్ దర్శకుడు రాజగోపాల్ నిర్మించిన షార్ట్ ఫిల్మ్ నాదేశ పరిశుభ్రతే - నా భాధ్యత ఆలోచింపజేసేదిగా ఉన్నట్లు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా దర్శకునికి దుశ్శాలువ, మొమెంటో తో సత్కరించారు.

కార్యక్రమానికి వైజాగ్ ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి నరవ ప్రకాశరావు స్వాగతం పలికారు. ఐ.ఐ.ఏ.యం డైరక్టర్ విజయ కార్యక్రమ విశిష్టత, లక్ష్యాలను వివరించారు. అధ్యక్షత వహించిన స్వచ్ఛ అంబాసిడర్స్ కన్వీనర్ ప్రొఫెసర్ వి బాలమోహన్‌దాస్ స్వచ్ఛ భారత్ కార్యక్రమ ప్రారంభం, విశిష్టతలను గురించి వివరించారు.

పేజి . . .2

తదుపరి సెంచూరియన్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.యస్.యన్.రాజు, ప్రథమ ఆసుపత్రి ఛైర్మన్ పి.విశ్వేశ్వరరావు, రోటీరియన్ పి.ఎల్.కె.మూర్తి, నరవ ప్రకాశరావు, ఏ.యం.ఓ.హెచ్ డా.లక్ష్మి తులసి తదితరులు ప్రసంగించారు.

అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛ అంబాసిడర్లు స్వచ్ఛ విశాఖకు ఆదర్శంగా నిలచి భాగస్వాములవడం పట్ల ప్రశంసలు అందుకొన్నారు.

పౌరసంబంధాల అధికారి
జివియంసి